# ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

- రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేశా
- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన రజకసంఘం సభ్యులు



బీఆర్ఎస్‌లో చేరిన మూసాపేట రజక సంఘం సభ్యులు, చక్రాపూర్ గ్రామ యువకులతో ఎమ్మెల్యే ఆల

మూసాపేట, నవంబర్ 27 : ప్రతి పక్షాల అబద్ధపు మాటలు, బూటకపు హామీలను నమ్మొద్దని, నియోజకవర్గంలో రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం మూసాపేట ఆదర్శ మహిళా సెంటర్ వద్ద మూసాపేట రజక సంఘం సభ్యులు, చక్రాపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు ఎమ్మెలే ఆలకు మద్దతూ తెలుపుతూ బీర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో కోట్లాడి దేవరకద్ర నియోజకవర్గానికి కోట్లాది రూ పాయలు తీసుకొచ్చి ఆదర్శవంతంగా అభివృద్ధి చేశానన్నారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా పార్టీలకు అతీతంగా అండగా నిలిచానన్నారు. ప్రతి రోజూ ప్రజల మధ్యనే ఉంటున్నానిని..ఎప్పటికి ఉంటానన్నారు. ప్రతి పక్ష నాయకులు చెప్పే తప్పుడు మాటలను నమ్మొద్దన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న దేవరకద్ర నియోజకవర్గాన్ని విచ్చిన్నం చేయాలనే కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందన్నారు. కావున వారి ఉచ్చులో పడొద్దని సూచించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి మళ్లీ నన్ను గెలిపిస్తే నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్, రైతుబంధు మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు, అచ్చాయిపల్లి సర్పంచ్ చంద్రశేఖర్, సంకలమద్ది సర్పంచ్ డీ.స్వరూపా, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమాన్ని కోరేది బీఆర్ఎస్సే..

- కారుగుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే ఆల సతీమణి మంజుల



ఉంద్యాల లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఆల మంజుల

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), నవంబర్ 27: తెలంగాణ రాష్ట్రంలో పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి క్షేమం కోరేది కేవలం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. సోమవారం చిన్న చింతకుంట మండలం గ్రామంలో కారుగుర్తుకు ఓటు వేయాలని సోమవా ఆమె మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆలకే మా మద్దతు

- డీసీఎం అసోసియేషన్ నాయకులు



ఎమ్మెల్యే ఆలకు మద్దతు ప్రకటిస్తున్న డీసీఎం అసోసియేషన్ సభ్యులు

మూసాపేట, నవంబర్ 27 :మూసాపేట డీసీఎం అసోసియేషన్ సంఘం సభ్యులు ఏక పక్షంగా బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి మద్దతు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని సంఘ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ ఇంద్రయ్యసాగర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరి ఎమ్మెల్యే ఆలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు మదీనా అహ్మద్, కోఆప్షన్ సభ్యుడు అబ్దుల్ జమీర్ మాట్లాడుతూ డీసీఎం సంఘం ఏర్పాటుతో పాటు ఉపాధి పెంపునకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పూర్తి సహకారం అందించి తమకు అండగా నిలిచారని, ఆయన గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రాజు, కోట్ల రవి, రమేశ్‌రెడ్డి, కలీం తదతరులు పాల్గొన్నారు.

## మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



పెద్దమునుగలచేడ్‌లో ప్రచారం చేస్తున్న సర్పంచ్ విజయలక్ష్మి

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 27 : బీఆర్ఎస్ వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి, వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్దముగనుల్‌చేడ్ సర్పంచ్ నల్లమద్ది విజయలక్ష్మి కోరారు. సోమవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పాలనలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సాగునీటి కోసం చేసిన కృషిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గతం కంటే అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

- గ్రామ గ్రామానా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఇంటింటి ప్రచారం



దేవరకద్ర మండలం గూరకొండలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్ర, నవంబర్ 27: పేదల సంక్షేమమే సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎంపీపీ రమాదేవి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ విజయా వెంకటేశ్, ముడా డైరక్టర్ కర్ణం రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గ్రామాల్లో చేసిన అభివృద్ధి, ఎన్నికల మ్యానిఫెస్టోను వివారించారు. మరోసారి బీ ఆర్ ఎస్ అధికారంలోకి వస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఈసారి బీఆర్ఎస్ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గేలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాలరాజు, నాయకులు ఉప్పరి సత్యం సాగర్, శివనంద్, గోపాల్, కాశీనాథ్‌గౌడ్, కుర్వ రాము, రాధాకృష్ణ, యుగేందర్ రెడ్డి, చాల్మారెడ్డి, సయ్యద్ జక్కి, బైండ్ల రాములు,బాలరాజు, శాలి ఆంజనేయులు, శివ, చంటి, ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

### భూత్పూర్ మండలంలో..

భూత్పూర్, నవంబర్ 27: మండలంలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ ఆధ్వర్యంలో, మండలంలోని మద్దిగట్ల, వెల్కిచర్ల గ్రామాల్లో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, కొత్తమొల్గరలో రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సింహాగౌడ్, కరివెన గ్రామంలో సింగిల్‌విండో చైర్మన్ కదిరె అశోక్‌రెడ్డి, తాటిపర్తి లో ముడా డైరెక్టర్ చంద్రశేఖర్‌గౌడ్, అమిస్తాపూర్‌లో ముడా డైరెక్టర్ సాయిలు, పోతులమడుగు గ్రామంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, తాటికొండలో మాజీ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, గోప్లాపూర్‌లో సత్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి మరోసారి ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరా రు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు సత్తూర్ నారాయణగౌడ్, కౌన్సిలర్లు శ్రీనివాస్‌రెడ్డి, బాల కోటి, రామకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



భూత్పూర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు

### మూసాపేటలో ..

మూసాపేట, నవంబర్ 27: మండల కేంద్రంతో పాటు మండలంలోని నిజాలాపూర్, సంకలమద్ది, వేముల, నందిపేట, కొమిరెడ్డిపల్లి, జానంపేట, అచ్చాయిపల్లి, చక్రాపూర్, పోల్కంపల్లి తదితర గ్రామాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే అలకు మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట మండలంలో ..

### కొత్తకోటలో..

కొత్తకోట, నవంబర్ 27: తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయని జడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన అమడబాకుల,సత్యహళ్ళి గ్రామాల్లో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిపెస్టోపై గడప గడపకు వివరించారు. అలాగే పట్టణంలోని వివిధ వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, సంధ్య, పద్మ, రామ్మోహన్ రెడ్డి, తిరుపతయ్య, ఖాజమైనుద్దీన్, సుజాత, తిరుపతయ్య, నాగన్నసాగర్, బాలకృష్ణ, బాబురెడ్డి, రాధ మ్మ, రామకృష్ణారెడ్డి, మైబు,మోహన్‌కుమార్, ప్రసన్నలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కొత్తకోట మండలంలో..

### మదనాపురంలో..

మదనాపురం, నవంబర్ 27 : మండల కేంద్రంలో ని వడ్డెర కాలనీలో ఎంపీపీ పద్మావతి బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను గడప గడపకు వివరిస్తూ కారుగుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, మాజీ మండల అధ్యక్షుడు రాములు, ఉప సర్పంచ్ అనిత, దంతనూరు సర్పంచ్ శ్రావణి, తిర్మలాయపల్లి ఎంపీటీసీ సరస్వతి, నాయకులు శాంతన్న, పరశురాములు, మహిళలు పాల్గొన్నారు.



మదనాపురంలో..